This Question Paper contains 4 Printed Pages.

**New Pattern**

**02T(A)**

# TELUGU, Paper-II

*(First language)*

**Parts A and B**

**Time : 2.45 Hours]** **[Maximum Marks : 40**

**సూచనలు:**

(1) ఈ ప్రశ్నపత్రంలో **Part-A**, **Part-B** అనే విభాగాలుంటాయి.

(2) **Part-A** రెండు సెక్షన్‌లుగా ఉంటుంది. **Part-A** కు సమాధాన పత్రంలో **Part-B** కు ప్రశ్నపత్రంలోనే సమాధానాలు రాయాలి.

(3) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక (Internal choice) ఉంటుంది.

(4) మొదటి **15** ని॥ ప్రశ్నపత్రం చదవడానికి, మిగిలిన **2.30** ని॥ సమాధానాలు రాయడానికి కేటాయించాలి.

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 30***

**I.** **అవగాహన – ప్రతిస్పందన** (12 మార్కులు)

**అ.** **1.** ఈ క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో రాయండి. **4×1=4**

అ. అంగదుని చేతిలో రావణ కుమారుడు ఇంద్రజిత్తు ఓడిపోయాడు.

ఆ. శ్రీరాముని ఆదేశం మేరకు గుహుడు నావను సిద్ధం చేసాడు.

ఇ. మారీచుణ్ణి వధించి శ్రీరాముడు వెనుదిరిగాడు.

ఈ. త్రికూట పర్వతం మీదున్న లంకకు చేరాడు హనుమంతుడు.



www.sakshieducation.com

www.sakshieducation.com



**ఆ.** ఈ క్రింది పద్యమును చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4×1=4**

అనువు గాని చోట నధికుల మనరాదు.
కొంచెముండుటెల్ల గొదువ కాదు
కొండ యద్దమందు గొంచెమై యుండదా?
విశ్వదాభిరామ వినురవేమ.

**ప్రశ్నలు:**

2. కొంచెముగా కనిపించేది ఏది?
3. కొదువ అనగా అర్థమేమిటి?
4. ఎక్కడ అధికుల మనరాదు?
5. ఈ పద్యాన్ని రచించిన కవి ఎవరు?

**ఇ.** ఈ క్రింది పేరా చదివి ప్రశ్నలకు తగిన సమాధానములు వ్రాయండి. **4×½=2**

ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు వైద్యుని వద్దకు వెళ్ళడానికి ముందు రోగులకు చేసే చికిత్సను ప్రథమ చికిత్స అంటారు. ఈ విధమైన చికిత్స వల్ల రోగికి మేలు జరిగే అవకాశం ఉంటుంది. ప్రమాదాలు జరిగినప్పుడు కాని, వ్యాధి సోకినప్పుడు కాని కంగారుపడకుండా ఈ చికిత్స నందించాలి. ప్రథమ చికిత్స తరువాత తప్పనిసరిగా వైద్యుని సంప్రదించాలి. అందుకనే ప్రథమ చికిత్స పెట్టె మనకు అందుబాటులో ఉండాలి.

**ప్రశ్నలు:**

6. ప్రథమ చికిత్స తరువాత తప్పనిసరిగా ఏం చేయాలి?
7. రోగికి ఎప్పుడు మేలు జరిగే అవకాశం ఉంటుంది?
8. ప్రథమ చికిత్స అంటే ఏమిటి?
9. పై గద్యము ననుసరించి ఒక ప్రశ్న తయారు చేయండి.



www.sakshieducation.com

www.sakshieducation.com



ఈ. 'ప్రకటన'ను చదివి తగిన జవాబు రాయండి. **4×½=2**

పత్రికా ప్రకటన

2015-16లో నిర్వహించబడిన పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లా నుండి ఉత్తమ గ్రేడులు సాధించిన 40 మంది విద్యార్థినీ విద్యార్థులు మేథాపురస్కారము నిమిత్తము ఎంపిక చేయబడి యున్నారు. ఎంపిక కాబడిన వారికి ఈ విషయం ఇదివరలో తెలియజేయడమైనది.

కావున సంబంధిత విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మార్కుల జాబితా, హాల్ టిక్కెట్టు నకళ్ళు తీసుకుని ది. 12.12.2016 శనివారం మేథా సేవాసమితి, కృష్ణలంక, విజయవాడ వారి కార్యాలయము నందు మ 2 గం॥లకు హాజరు కావలయును. అదే రోజు సా. 4 గం॥లకు జరిగే సభలో విద్యార్థులకు మేథా పురస్కారములు అందజేయబడునని తెలియజేయడమైనది.

**ప్రశ్నలు:**

**10.** ప్రకటన ఎవరు ఇచ్చారు?

**11.** మేథా పురస్కారము ఎవరికి ఇస్తారు?

**12.** కృష్ణలంక ఎక్కడ ఉంది?

**13.** పురస్కారము ఇచ్చే తేదీ ఏది?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** (18 మార్కులు)

**ఉ.** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **2×2=4**

**14.** మంథర పాత్ర స్వభావాన్ని రాయండి.

**15.** "వ్యక్తులు జీవించి వున్నంత వరకే వైరముండాలి. తరువాత దానిని వదలి వేయాలి" అని విభీషణుడితో శ్రీరాముడు పలికిన మాటలను బట్టి మీరేం గ్రహించారు?



www.sakshieducation.com

www.sakshieducation.com



**ఊ.** క్రింది ప్రశ్నలకు పది, పన్నెండు వాక్యాలలో సమాధానములు రాయండి. **1×4=4**

**16.** వాల్మీకి రామాయణం రచించడానికి దారి తీసిన పరిస్థితులను విశ్లేషించండి.

**లేదా**

వాలి సుగ్రీవుల మధ్య విరోధానికి గల కారణాలను తెలుపండి.

**ఋ.** ఏవేని **రెండు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **2×5=10**

**17.** మీ పాఠశాలను గురించి మీ మిత్రునకు లేఖ రాయండి.

**లేదా**

అధిక జనాభా వల్ల మన పర్యావరణం దెబ్బ తింటోంది. పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో తెలియజేస్తూ వ్యాసం రాయండి.

**18.** అనేక వ్యాధులకు కారణమవుతున్న దోమలను నివారించాలని తెలియజేస్తూ కరపత్రం తయారు చేయండి.

**లేదా**

''స్త్రీలు పూజనీయులు'' ఈ అంశంపై పది నినాదాలు రాయండి.

---



www.sakshieducation.com

www.sakshieducation.com

This Question Paper contains 4 Printed Pages.

**New Pattern**

**02T(B)**

# TELUGU, Paper-II

*(First language)*

**Parts A and B**

**Time : 2.45 Hours]** **[Maximum Marks : 40**

**సూచనలు:**

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. **Part-B** కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంలోనే రాసి, **Part-A** సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 10***

**III. భాషాంశాలు (పదజాలం – వ్యాకరణం)** (10 మార్కులు) **$20\times\frac{1}{2}=10$**

**ఈ క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగా నున్న కుండలీకరణాలలో ఆ సమాధానం సూచించే అక్షరాన్ని నమోదు చేయండి.**

1. ఆ పరివ్రాజకుడు చెప్పగా విని మిక్కిలి ఖిన్నుడనయితిని – ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని గుర్తించండి. [ ]

   (A) ఆ సన్యాసి చెప్పగా విని చాలా బాధపడ్డాను.

   (B) ఆ పరివ్రాజకుడు చెప్పగా విని ఖిన్నుడనయ్యానా?

   (C) ఆ పరివ్రాజకుడు చెప్పగా విని బాధపడలేదు.

   (D) ఆ సన్యాసి చెప్పగా విని ఖిన్నుడను కాలేదు.

2. ఏ పాపాత్ముని ముఖంబు నీక్షించితినో – ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని గుర్తించండి. [ ]

   (A) ఏ పాపాత్ముని చూసానో నేను

   (B) ఏ పాపాత్ముని ముఖాన్ని చూసానో

   (C) ఏ పాపాత్ముని ముఖాన్ని చూడలేదు

   (D) ఏ పాపాత్ముని చూడలేదు నేను

02T(B)/New

**NA**

P.T.O.

www.sakshieducation.com

www.sakshieducation.com



3. తాత పిల్లలకు నీతి కథలు చెప్పాడు – దీనికి కర్మణి వాక్యం గుర్తించండి. [ ]

(A) తాత చేత పిల్లలకు నీతి కథలు చెప్పబడ్డాయి

(B) తాత చేత పిల్లలకు నీతి కథలు చెప్పబడలేదు

(C) తాత పిల్లలకు నీతి కథలు చెప్పాడా?

(D) తాత పిల్లలకు నీతి కథలు చెప్పలేదు

4. రైతుల చేత పంటలు పండించబడ్డాయి – దీనికి కర్తరి వాక్యం గుర్తించండి. [ ]

(A) రైతులు పంటలను పండించలేదు.

(B) రైతులు చేత పంటలు పండించబడలేదు.

(C) రైతుల చేత పంటలు పండించబడ్డాయి.

(D) రైతులు పంటలను పండించారు.

5. ''నేను తిరుపతికి వెళతాను'' అని అమ్మ అన్నది – దీనికి పరోక్ష కథనం గుర్తించండి. [ ]

(A) తాను తిరుపతికి వెళ్ళనని అమ్మ అన్నది.

(B) తాను తిరుపతికి వెళతానని అమ్మ అన్నది.

(C) నేను తిరుపతికి వెళ్ళను అని అమ్మ అన్నది.

(D) నేను తిరుపతికి వెళతాను అని అమ్మ అనలేదు.

6. చెప్పుడు మాటలు వినవద్దని రచయిత అన్నాడు. – ప్రత్యక్ష కథనం గుర్తించండి. [ ]

(A) ''చెప్పుడు మాటలు వినవచ్చు'' అని రచయిత అన్నాడు.

(B) ''చెప్పుడు మాటలు వినవద్దు'' అని రచయిత అనలేదు.

(C) ''చెప్పుడు మాటలు వినవద్దు'' అని రచయిత అన్నాడు.

(D) ''చెప్పుడు మాటలు వినమని'' రచయిత అన్నాడు.

7. ప్రతి పనికి లాభం ఉంటుంది – దీనికి వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి. [ ]

(A) ప్రతి పనికి లాభం ఉంటుందా?

(B) ప్రతి పనిలో లాభం ఉంటుంది.

(C) ప్రతి పనికి లాభం ఉండే ఉంటుంది.

(D) ప్రతి పనికి లాభం ఉండదు.



www.sakshieducation.com

www.sakshieducation.com



8. సోముడు అడవికి వెళ్ళి, కట్టెలు తెచ్చాడు – ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి. [ ]

(A) సంయుక్తం (B) సంశ్లిష్టం

(C) ప్రశ్నార్థకం (D) ఆశ్చర్యార్థకం

9. 'ఆకాశం నీలంగా ఉంటుంది' – ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి. [ ]

(A) సంశ్లిష్టం (B) చేదర్థకం

(C) సామాన్యం (D) సందేహార్థకం

10. ''నీవు శాస్త్రవేత్తవు కాగలవు'' – ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి. [ ]

(A) సామర్థ్యార్థకం (B) సందేహార్థకం

(C) సంశ్లిష్ట వాక్యం (D) సంయుక్త వాక్యం

11. 'ఆహా' ఎంత రుచిగా ఉందో!'' – ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి. [ ]

(A) చేదర్థకం (B) సందేహార్థకం

(C) ఆశ్చర్యార్థకం (D) అప్యర్థకం

12. 'వాహనాన్ని వేగంగా నడుపవద్దు' – ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి. [ ]

(A) నిషేధార్థకం (B) ఆశ్చర్యార్థకం

(C) ప్రశ్నార్థకం (D) సందేహార్థకం

13. ''మీరంతా పాఠం చదవండి'' – ఏ రకమైన వాక్యమో గుర్తించండి. [ ]

(A) చేదర్థకం (B) ప్రశ్నార్థకం

(C) సందేహార్థకం (D) విధ్యర్థకం



www.sakshieducation.com

www.sakshieducation.com



14. 'తిండి కలిగితే కండ గలదు' – ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి. [ ]

(A) విధ్యర్థకం (B) చేదర్థకం

(C) అప్యర్థకం (D) అనుమత్యర్థకం

ఈ క్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

15. గుండెలు బరువెక్కడం ..............................

16. మంత్రాలకు చింతకాయలు రాలడం ..............................

..............................

17. భగీరథ ప్రయత్నం ..............................

ఈ క్రింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.

18. కనువిప్పు ..............................

19. శ్రద్ధాసక్తులు ..............................

20. తదేకంగా ..............................



www.sakshieducation.com